శివ శతకము

13318

శ్రీరస్తు

శివశతకము.

శ్రీవిశాఖపట్టణపుజిల్లా శ్రీమత్పార్వతీపురసం
స్థాయుండును సహజపాండిత్యధౌరేయుండు
ను బుధజనవిధేయుండును నగు శ్రీతాతరా
మయోగినామధేయునిచే శివభక్తులకత్యం
తోప యుక్తరబుగా నీశివశతకంబుర
చియింపంబడి మండపాక పార్వతీ
శ్వర కవిశిఖామణిచే సవ
రింపంబడి హైమవతీము
ద్రాక్షరశాలయం
దుముద్రింపంబ
డిప్రచురింప
బడియె

1st Edition 500 Copies 1913.

శ్రీ

శివశతకము

కనకం సూర్యనారాయణ
ద్రవ్యసహాయమువల్ల
హైమవతీముద్రాక్షరశాల
యందు
ముద్రించబడియె.
పార్వతీపురం

౫౦౦ కాపీలు మొదటికూర్పు

౧౯౧౩

అవిఘ్నమస్తు.

శుభమస్తు.

శివశతకము.

క॥ శ్రీకరకరుణాగుణర। త్నాకర వరుణాదిదేవతావళి
కృతసేవాకగనిజాశ్రితార్ధవ। శీకరనీపాదములకు జే
మోస్తు శివా॥ ౧

క॥ లోహితగోత్రభవుండన్। శ్రీహితహితతాన్వకాం
ఘ్రి సేవారతుడన్। మోహితదొలగింపుము సుస।
మాహితసాంబశివ భూసురాత్మజుడ శివా॥ ౨

క॥ శ్రీరామయోగియనియెడు। పేరమహీజనులునన్ను
బిల్వగజెల్వం। బారనినుగొల్చుబుద్ధిను। దారతనిల
వెలసినాడదయజూడు శివా॥ ౩

క॥ అలశేషుడు మోయుధరణి। సలగర్దము నేనహింతు
ననుకీర్తియెనీ। యలఘుతరమహిమవర్ణన। సులభము
గా జేతుననుటశూలధర శివా॥ ౪

క॥ శంకరగౌరీహృదయవ। శంకరసంతాపకర నిశా
చరకులనా। శంకరసకలమనోరథ। శంకరనిశ్శంక జే
యుసంరక్ష శివా॥ ౫

క॥ శూలీదీనజనావన। కేళీబాలేందుమౌళి కృత్తాశ్రిత
పాపాళీమిత్రీకృతవన। మాలీగిరిజామనోబ్జ మిత్రాళి
శివా॥ ౬

క॥ ఈశాశారదఘనసం। కాశాసురవర్త్మకేశ కమలభ
వముఖా। ధీశాగారీశాపిసి। తాశాండజనిచయదాశ
యఘనాశ శివా॥ ౭

క॥ గంగాతరంగరంగ। త్తుంగజటాజూటవృషభ తురగశి
వాభిష్వంగాదరాంగజలధిని। షంగవనోధనవిషం
గసత్సంగ శివా॥ ౮

క॥ గర్గాదిమౌనిసేవిత। దుర్గాముఖజలజసూర్యదుర్లభ
శమసం। సర్గాసురవర్గాదర। భర్గాస్వర్గాపవర్గపర సుఖ
ద శివా॥ ౯

క॥ భూతగణాన్వితపర్వత। జాతాహితకామితార్థ సం
ధానరతా। వీతాఘవాత్రితాయపి। నీతాత్మసురారి
శైలనిర్ఘాత శివా॥ ౧౦

క॥ దక్షాధ్వరహరణజగ। దక్షకరుణాకటాక్ష రమ్య
గుణగణా। ధ్యక్షా భూసురసురముని। పక్షారాక్షసవి
పక్షఫాలాక్ష శివా॥ ౧౧

క॥ కైలాసాచలవాసా। హేలాసంకలితహాస హిమభూ
ధరజా। బాలాహృదయోల్లాసా। కాలాంబుదసదృశ
నీలగళభాస శివా॥ ౧౨

క॥ రంగత్ప్రసంగనిపుణసు। సంగశరక్షణవిభాంగచక్షు
ర్విజితా। నంగాశ్రితగంగావ్రాత। భంగానంతలస
త్కృపారంగ శివా॥ ౧౩

క॥ శాంతజనస్వాంతఘనా। శ్రాంతిశసుక్షైకాంతరూప
పంక్రీడనసం। క్రాంతశచీకాంతాఘ। ధ్వాంతనిశా
కాంతసర్వదాశాంత శివా॥ ౧౪

క॥ దేవమహాదేవమహీ। ద్ధేవార్చితపాదుకృత్యదేవస్తు
త్యా। భావాగోచరగోచర। భావవిభాసితలసత్ప్రభా
వభవ శివా॥ ౧౫

క॥ సోమాకరాకామహరా। హేమధరా ధరసుధన్వ
హేమాంగాది। వ్యోమచరస్తోమవర। ప్రేమకరశ్రీగు
ణాఢ్యశ్రీకంఠ శివా॥ ౧౬

క॥ ధీరజనోద్ధారగుణో। దారమనోహరహీరధవళశరీ
రా। సారనయస్ఫారవిజయ। చ్చారభయప్రదసపత్న
సంహరణ శివా॥ ౧౭

క॥ సంతతసుజనమహీజన। సంతానసంతానకుసుమసద్వి
మలమలా। క్రాంతచరాచరభూతని। యంతనియం
త్రితభయంకరాఘౌఘ శివా॥ ౧౮

క॥ గజదానవసంహరణా। త్రిజత్కల్యాణసుగుణధీజన
చేతోం। బుజసంచరణఘృణాన్విత। భుజగవిభూషణ
వినమ్రభూతగణ శి॥ ౧౯

క॥ నిజభృత్యాగధాశ్రవణ । ప్రజనితసంతోషబాష్పపరి
పూర్ణజన । ప్రజపోషణతత్పరప । కజగర్భసమస్త
సురముఖప్రణుత శివా॥ ౨౦

క॥ భయరహితయభయసహితా । నయమహితానియ
మహితధనప్రభువిహితా । జయదానాన్వయరతా । ప్రి
యదాశ్రియరిపువిపక్షవిషహర్తా శివా॥ ౨౧

క॥ ఇహపరసుఖదాయకములు । బహుదుఃఖనివారక
ములు పరమసుకృతమ్ముల్ । మహిమగుణవర్ణనములు ।
తుహినాంశుశిరోవిభూషదోషహర శివా॥ ౨౨

క॥ నీమహిమలెన్నవలవియె । శ్రీమహిళాపతికినైన శ్రీ
శంకరన । స్త్రీమహిలావణ్యముగగ । శ్రామహితునిగా
గజేసిలాలించు శివా॥ ౨౩॥

క॥ భవయనిన భవముబాయుట । శివయనిన శివత్వము
హిమసిద్ధించుటయున్ । భవదీయభక్తులకునట । భ
వవనటల బాపినన్ను బాలింపు శివా॥ ౨౪॥

క॥ మంచిగనిన్నదరించిన । మంచితభక్తిని దలంచియ
ఘహరణముగా । వించికొనిముదముగొనినీ । పంచిన
పనులే నొనర్తు బాలింపు శివా॥ ౨౫॥

క॥ ఇలబ్రతికినంతకాలము । నిలయంబునగలి మినిలిపి
నిరుపద్రవముల్ । సలిపితదుపాతకీలో । గలపి కొను
ముదేవనన్ను కరుణగని శివా॥ ౨౬॥

క॥ లలిమించినకామంబున।బలిమించెరముద్ధియోలనుబ
ట్టితి జెరలన్। జెలిమిన్ ఘనసుజ్ఞానపు। కలిమిన్మది
నింక నైనగలిగింపుశివా॥౨౭॥

క॥ దుష్టుల్లలో నతిదుష్టుడ।గష్టుల లోపలను మిగులగ
ష్టుడనాకీ। విష్టుడ నైయెటుబ్రోచెదొ। శిష్టులరయ
నీదుప్రీతినసిరినిలుపశివా॥౨౮॥

క॥ రాజతభూధరనిలయవి।రాజితభూధర భుజంగరా
జివలయఘ్నో। రాజిరిపువిలయసుమనో। రాజమనో
భర్మహర్మ్యరమ్యచరశివా॥౨౯॥

క॥ మంతనమున నైననునీ।చింతనమునమనసునిలిపి చిం
తింపుచును।న్నంతకు దాచెంతకుమఱి। యంతకుడు
నుచేరవెరచు హరసాంబశివా॥౩౦॥

క॥ రూపింపగనెవ్వరికిం। బ్రాపింపగరాదునిన్ను భవ
హరనాపై। గోపింపకనీసత్కృప। దీపింపగ జేయు
మఖిల దేవనుతశివా॥౩౧॥

క॥ కామాదులకేలోనై। నీమానితమంత్రపఠననిష్టవ
దలిదు। ర్వ్యామోహతబహుదుఃఖము।లీమెయినే
నొందుచుంటి నిపుడేలు శివా॥౩౨॥

క॥ ఏగతినూహించిననీ। వేగతియనిధృతియునూది వెర
పొందకని।చ్చాగతి జరియించితినిక। నాగతి నైనీవు
కావునను సాంబశివా॥౩౩॥

క॥ పనివిపనివి నేబిలువగ। వినివినసట్లూరకుంటి వినువా
రెవరో।కనికనవ దేమిపుణ్యా ము। కనిపింపగ రాగద
య్యా కరుణగనిశివా ॥౩౪॥

క॥ పర్వతనారదులాదిగ। సర్వతపోధనులునీదు సహజ
స్థితియున్। సర్వమెరుంగగజాలిరె।సర్వాత్మకనన్ను
గావుసదయతనుశివా॥౩౫॥

క॥ క్రతువులు పెక్కులొనర్చియు।క్రతుభుగ్వనితలను
ఖంబె కాంచునుమటినీ। యతులపద మొంద నేర్చని
క్రతుకర్తత్వనాశ్రితుండెకను ముక్తిశివా॥౩౬॥

క॥ మౌననియతిచేనిర్మల। మానసులై యోగవిధినిమ
న్నించినినున్। ధ్యానమొనర్తురుకాదే। మౌనకసన
కాది మునులు హీనాధశివా ॥౩౭॥

క॥ నీయాలోకముకలిగిన। నాయాలోకములుత్రోచున
డికలుగనినా।డేయవికానగరావట। నీయద్భుతమ
హిమదలపనిరుపమముశివా ॥౩౮॥

క॥ ఆడెదనీగృహభూముల। బాడెదభవదీయకథలబ్రి
మదంబుననేగూడెదయుష్మద్భకుల। వేడెదదావకప
దంబువిశ్వేశశివా ॥౩౯॥

క॥ దేవతలలోననీవే। దేవతవగుగాక వేర దేవతకలదే।
దేవతరక్షింపవెనా। దేవతవీవెయని నెమ్మదిందలతు
శివా ॥౪౦॥

క॥ సజ్జనమతినీపైనా। కుజ్జాతంబయ్యె భక్తి యుజ్జ్వల
ముగన। న్నిజ్జగతినీకృపాసం। పజ్జలధిమునుంగ జే
యుపరమేశశివా ॥౪౧॥

క॥ అనుదినము మనుజమాత్రుని।కనుజీవినిగాకద్రిప్ప
టన్ను చితమికనీ। యనుచరునిగననుమతిమై।ననుమ
తిమైకొనుమునిన్నెనమ్మితిని శివా ॥౪౨॥

క॥ ఎరవుగదే యీదేహం। బరయగదేవరనునమ్మియ
ర్చింపరుగా। మరణంబున యెరిగియునిను। శరణంబు
నరుగదనరులు జడమతులుశివా ॥౪౩॥

క॥ ఎల్లజగంబులకీవె। వల్లభుడనటంచునార్య వచనంబు
లనే।దెల్లముగదెలియవినినా।యుల్లంబుననిన్నెనమ్మి
యుంటిగదశివా ॥౪౪॥

క॥ ఎట్టిమహామహిమయొనీ। యట్టిమహాపురుషునెంచ
నైనంగవనిం। కెట్టివిపర్యాసంబులు। పుట్టిననినుదల
చునంతబోవుగదశివా॥౪౫॥

క॥ తప్పెరుగుట యతిసులభం। బొప్పెరుగుట దుర్ల
భం బయోసాంబానా। యొప్పెరిగి కావరమ్మిపు
డొప్పులకుప్ప యననీవతొప్పుచునుశివా ॥౪౬॥

క॥ మూఢమతినైననాకుని। రూఢమతింజూపు నీస్వరూ
పమునినునే। గాఢమగుభక్తి వేడెద। బ్రౌఢమనో వా
సయీశ పరమేశశివా ॥౪౭॥

క॥ ఈశ్వరనీకృప కలిగిన। శాశ్వతముగ బుణ్యలోకసా
మ్రాజ్యరమా। ధీశ్వరుడైనరుడుండడె। విశ్వాత్మ
కశ్రీగిరీశవిశ్వేశశివా॥౪౮॥

క॥ ఆటలబాటలనాయువు। పూటకుపూటకును దరిగి
పోయెనకటయింక। కేటికిసంశయమాజము। ధాటి
కిసేనోర్వజాల దయజూడుశివా॥౪౯॥

క॥ కాలభటులుసువులంగొను। కాలంబునజూడమరియు
కాలముగలదే। మేలుగనిను ధ్యానించుట। కేలుమని
న్నిపుడెతలతు నెదలోన శివా ॥౫౦॥

క॥ కర్తవునై భర్తవునై। హర్తవునై నీవు క్రియలనన్నిట
నుజగద్వర్తనమరయుదువఖిలో। ద్ధర్తాభక్తార్తినారణ
దాక్షిణ్య శివా॥ ౫౧

క॥ ఈధనముఁలీగృహాదులు। సాధనీములెనీదుభక్తి సంప
దగనగన్। నాధనమునీదుభక్తియు। మోధనదసుమి
త్రపరమయోగినుత శివా॥ ౫౨

క॥ తొల్లింటిసాధువృత్తిని। మెల్లనవిడనాడినరుడుమితిలేని
విప। ద్వల్లులజిక్కియునీపద। పల్లవములగొలిచిబాగు
పడగలడు శివా॥ ౫౩

క॥ అన్నిటికీవధికుడవని। యెన్నికరంబమరభక్తి నెదన
మ్మితినీ। వెన్నికలతలనుబన్నిన। నిన్నికనే విడువఁ
మ్ము నెమ్మదినిశివా॥ ౫౪

క॥ ఎన్నిభవంబులకుభవ। త్వన్నిధిదొఁగొనుమనుచెప్పు
ము సంయమినుతనీ। పన్నిదమునిలువనాయా।పన్ని
ర్వాపణమొనర్పపరమేశశివా॥ ౫౫

క॥ కలగనిమేల్కొన్నటులీ। కలిగినయజ్ఞానమెడలగాం
చితినీని।ర్మలగుణకథనంబనునొక।యలఘుసుబోధ
మున శ్రీమహాదేవశివా॥ ౫౬

క॥ భేకమునుదందశూకం। బాకలివోమ్రింగదలచియు
ణగినగతిను। దేహికమునదేహింబొరిగొన భీకరముగ
మృత్యువుండుబెదరింపుశివా॥ ౫౭

క॥ కాలుడనులుబ్ధకుండువి। శాలమగువిదేశమనెడు జా
లంబునదుశ్శీలురనుమృగములనుగొని। హాళింజిదు
మునటవానినదలింపుశివా॥ ౫౮

క॥ చేరిననుజేరనైతిని। కోరిననుంగోరనైతి గొనకొను
భక్తిన్।వేరొకసిశరణమిరము। వేరొకకూటికాదు
కరుతవినుసాంబశివా॥ ౫౯

క॥ నిజకృతకర్మంబులనీ।నిజకృతధర్మములగనకనిర్మితం
బగు।వృత్తి జరించుచునే నప్పటి।కజుడవినుజేరనేర
నైతిగదశివా॥ ౬౦

క॥ కనుమూయగనాపిమ్మట।గనుమూర్ఖుడునిరయదుః
ఖగర్తమునిపుడే।గనుమూయకుండగానీ।కనుదెరప్పు
మునన్నుకరుణగాంచుటకుశివా॥ ౬౧

క॥ బలితనయుండగు బాణుని। వెలిపాళెమునంగ నీవు వెలసియతనివా।కిలిగాచియుండిమఱిమి। క్కిలిగావగ లేదెమున్ను గిరిభవ సశివా॥ ౬౨

క॥ భళ్ళాణుండను రాజును। చల్లమ మల్లమననతని సతులనుమున్ను ।త్యుల్లాసంబున నీపురి।కల్లనదోడ్కొన గలేదె హరసాంబశివా॥ ౬౩

క॥ వేడఁకొనవారలకుఁబల్। వేడుక నిష్టార్థసిద్ధి వెలయింపుచును।న్వాడవుననుఁజూడవుమా। టాడవ యోనీకుధర్మమగునెట్లుశివా॥ ౬౪

క॥ యుక్తాయుక్త వివేకుల। బాసిక్తనవుణ్యులద్వ దీయపదనంసేవా।సక్తులసద్భక్తులన। న్మక్తులగాఁ జేయుటరుదె మోహాత్మశివా॥ ౬౫

క॥మూఁడుపురంబులనొక్కటి। గూడఁకొనం జేసివానిగురిఁజేసిసురల్।వేడుకొనఁజేసియేసితి। తోడఁకొనన్ శారిశరంబుతొలినీకుశివా॥ ౬౬

క॥ భస్మానులేపశోభిత। భస్మాసుర దారుణతను బరికింపుచుము।న్విస్మయమగవానిన్వే। తస్మయునిగఁ జేయలేదె తగనీవుశివా॥ ౬౭

క॥ ఉరువడిదశకంఠుడుతన। యిరువదిచేతులను నీకునిమ్మగుధరమున్।ధరమున్నీదికినెత్తగ। గరమలిగితిగాదె వానిగండణగశివా॥ ౬౮

క॥ గర్వాన్వితులగుఖలులన। ఖర్వామర్షయుతదృష్టిగన
గొంచుభువిన్। నిర్వాపణమొనరించుట। శర్వాణీవి
ఱుకినీకుసహజంబుశివా॥ ౯౯

క॥ హారంబులుసర్పములువి। హారంబులుపితృవననాశో
యంబులటమనో। హారంబులివియయటనీ। హారవి
హారములజూడనరుదౌనుశివా॥ ౨౦

క॥ తలనీటముంచిసగ్నం। బులమీదనువైతువటపశిబు
ద్ధులరైన్నిగ్గొలుచు మహాత్ములకిదిమాది। దలపగజో
ద్యంబుగాబెదానఘనశివా॥ ౨౧

క॥ భళిభళియనినిన్నమరా। వళిపొగడగనేగుదెంచి వడి
బోవ్రుముసెం। జలివాపియిపుడనీకం। జలిగావించె
దనుభక్తిసల్పుచునుశివా॥ ౨౨

క॥ కనికరముతోడననువే। కనికరముంగావనీవకావఁచి
తిపీ। కనికరమగునిమ్మాలయె। కనికరమునన్నుయ
భయకంబిమ్ముశివా॥ ౨౩

క॥ చారునిగచాయనిగమా। చారునిగసమస్తలోకసత్పు
ఖపదసం। చారునిగవివ్యతత్వవి। చారునిగనొనర్పుస
త్ప్రచారతనుశివా॥ ౨౪

క॥ నీసరివిభుండునాకును। నాసరిభృత్యుడనునీకునానా
టికికన్। వేసరినెమకిన లేడన। వేసరిలేనికృపనేలుకో
వేలశివా॥ ౨౫

క॥ పూర్వభవస్మృతినాకున। పూర్వమె లేకుండుటెపుడు
పాడమినదగనా। పూర్వస్థితి నేనింతకు। పూర్వమేలు
కొనినిన్ను బూజింతుశివా॥ ౭౬

క॥ నేనెంతయణచిపెట్టిన। దానెంతయుమనముసత్ప్రసం
బుదొలగుచున్। హీనవృపనుల కెపోవున। హీనకృపం
బ్రోవుదానిహింసించిశివా॥ ౭౭

క॥ వ్యోమానిలాగ్నిజలభూ। సోమాదులవలననన్ను
శోధింపుచునీ। వేమరకరతు సేయుము। నేమరుపక ని
న్భజింతునెమ్మదినిశివా॥ ౭౮

క॥ పథ్యముగ నాకుతగు నై। పథ్యమునంగావనీకుపట్టిదెత
లపున్। మిథ్యాప్రతిజ్ఞుడనరే। తథ్యంబుగ నిన్ను దేవ
తావరులుశివా॥ ౭౯

క॥ నిజదాసపోషనుడవని। నిజముగదాసత్వబుద్ధి నిను
ప్రార్థింపం। గుజనుకనగుబ్రోవకనీ। కుజనునెననుప
తితపూతగుణవిభవశివా॥ ౮౦

క॥ పుట్టినవారలమఱియుం। గిట్టినవారలనుజూచి గిరిశ
మనమునన్। యిట్టిదెనాబ్రతుకనుచును। గట్టికనినున
మ్మినాడగావుననుశివా॥ ౮౧

క॥ వత్సాయనినను బిలచిన। ముత్సుకతనీసమీపము
వకుదిగియకీ। వుత్సర్జించితివేవిచి। కిత్సభవన్మనము
నందు గీల్కొనెనుశివా॥ ౮౨

క॥ హెచ్చుగసుఖములనొందుచు। నిచ్చగువిధమూనగ
నీదుమేలగువిటన్। నిచ్చలునీభక్తులుతమ। యిచ్చజ
రింతురికద దేవయీశానశివా॥ ౮౩

క॥ మలమూత్రసహితగర్భం। బులదూరగగోరకుం
బుద్ధినినాకిం।పలరగనిమ్మనినినునీ।కొలచినివేనిపు
షేద్దుకొనిమెదసుశివా॥ ౮౪

క॥ శివశంభో శివశంభో। శివశంభోయనుచునీదు శివ
నామంబే।యవనిసురుండుతగనీ। యవనిబఠించు వు
ఱియాతడధికుండుశివా॥ ౮౫

క॥ సుతులనుచు సతులనుచును పతులనుచునుహితు
లుననుచుభ్రమయుతమతులై। మతులన్నినుదలప
కస।ద్గతులం బాసెదరునరులుగనుగొనుముశివా॥ ౮౬

క॥ అతిపుణ్యాతముల్సంగతి। ధృతిమతిగనివారిసదుపదే
శంబునస।న్మతిదిరిగిననరునకుస। ద్గతితనయరచేరిద
నగదగునండ్రుశివా॥ ౮౭

క॥ పారద్ధానుభవంబై। వ్వారలకుంచప్పితిమగవశమా
నెజగ।ద్భారకమైనను వాదగు।భారమునీభారమంటి
శాలింపుశివా॥ ౮౮

క॥ కీర్తింపనేరనినునా। మూర్తింగనివేగబోధ్రిచియుధిరం
బగుస।త్కీర్తింగసుముదమాకర। మూర్తి క్రైకొను
ముకేలుమోడ్చెదనుశివా॥ ౮౯

క॥ పీనముసీహృదయముకొ।పీనను భూతియుధరించిభి
క్షగొనుటయే। పూనితివివర్తితముగానీ। పూసికనా
కెరుగజెప్పభూతేశశివా॥ ౯౦

క॥ శివరాత్రివచ్చెననివిని।శివలింగార్చనలొనర్చజితిం
పకవ।ద్దివసముకయుపతిజనములు। నవనిజనుల్ గప
యుదలతురహహాశివశివా॥ ౯౧

క॥ ఆలోచనపరులగుచుదు।రాలోచనపరులుగాకరాజి
ల్లిననీ। యాలోకము నొందుచుమఱి। నీలోకముగాం
తురిజనులుసిఖలాత్మశివా॥ ౯౨

క॥ కంటికిరెప్పవలెన్ము।కంటిననుంగాంతువనుచుగ
డునమ్మితినా। కంటబడుమయ్యానీని।వెంటకకగు
ణాసమృద్ధిగాన్పింపశివా॥ ౯౩

క॥ ఉదయాస్తమయాచలవలె। నుదయాస్తమయాదు
లంచనూహింపకదు।ర్మదులైకలిధర్మసుసు। మ్మదు
లైనినుదలపరయయెమానవులుశివా॥ ౯౪

క॥ ఈజీవమెడిలగానల। రాజీవాప్తసుతుడధికరాక్షసని
కల్। వ్యాజములేకనొనర్పగనాజముబారిబడకజాల
నరయుననుశివా॥ ౯౫

క॥ దానజపహోమయజ్ఞవి। ధానమ్ములనైన దృశ్యతం
బొందనినీ। మానితరూపముబహుస। న్మానముతో
నాకుజూపుమానతుడశివా॥ ౯౬

క॥ ఘనపటలముగా ర్వంబుల। ఘనతరముగ గలయగ
ప్పు నైపడి మోహం।బను నొక పెనుచీకటినా।కనులం
గప్పంగసిన్ను గన నైతిశివా॥ ౯౭

క॥ నీపట్టని నే నన్నను। నీపట్టినపట్టు విడక నిర్దయతననుం।
జేపట్టుటదలపవు మఱి। చూపట్టటగలుగునెట్లు చో
ద్యము శివా॥ ౯౮

క॥ పృధివీభగీరధుడధిక। ప్రధితయశోధనుడు తొల్లి పర
మతపంబున్। విధియుక్తిని జేయగనిర। వధియుక్తిని
గంగనీవెవరగంగశివా॥ ౯౯

క॥ నను గన్న తల్లిదండ్రులు। నినుజూపిరిగతిగ నాకునీవె
య్యేదిచే।సిన జేయుమెద్దిగావిం।చినన మ్మోల్లీకడలీవ
శ్రీకంఠశివా॥ ౧౦౦

క॥ మున్నుంగొందరదుఃఖా। పన్నులబ్రోచితివటన్న
వలుకెడనమ్మన్।జన్నగబ్రిసన్న మతినై। నన్నుంగా
వంగబిడపనవైదన శివా॥ ౧౦౧

క॥ సరసకవిత్వపాదన। నిరతిశయప్రజ్ఞ నాకునీవొసగు
ము నే।నిరతముని నుసేవించెద। బురదానవహరణదే
వముసిశరణశివా॥ ౧౦౨

క॥ సత్యానందమయుండవు। సత్యాకారుడవుసకల స
త్యాధ్యుడవున్। సత్యానుమోదివని నిను।సత్యము
గాదలతునేనుసర్వాత్మశివా॥ ౧౦౩

క॥ జయమృత్యుభయవినాశన। జయవిజయాభీష్టవరద
జయసర్వేశా। జయదివిజలోకసన్నుత। జయదీనశర
ణ్యామాకుజయమిమ్ముశివా॥ ౧౦౪

క॥ జలనిధులు సూర్యచంద్రులు।కులగిరులును తారక
లునుకుంభినిలోనం। గలయంతకాలమీకృతి। వెల
యంగాజేయుమీశవిశ్వేశశివా॥ ౧౦౫.

క॥ ఎవ్వరైనభక్తితోన్। శివశతకమువినినజదువ శీఘ్ర
ములోనన్।భవదీయకరుణదన్మా। నవవర్యులదను
పుమాపినాకధరశివా॥ ౧౦౬

క॥ అతులశివభక్తిసంప। ద్యుతుడగు శ్రీతాతరామ
యోగీశ్వరుడీ।శతకమువిరచించెనున। మ్మతిగైకొని
యతనిగరుణమనుపుమికశివా॥ ౧౦౭

క॥ మంగళముసతీపతికి। న్మంగళముసు మేరుమలయనగ
సమధృతికిన్। మంగళముజగన్నుతునకు। మంగళమ
భవునకునీకుమంగళముశివా॥ ౧౦౮

క॥ పరమేశ్వరుకృపనష్టో।త్తరశతముగగందపద్యదామ
మునాస్థన్।విరచించితిదీనింగని।సరసకవుల్ తప్పులు
న్ననవరింపవలెన్॥ ౧౦౯

సంపూర్ణము.

13318